# క్రొత్త ప్రపంచం యొక్క చిత్రానికి ఆధారం - వర్తమాన శ్రేష్ఠబ్రాహ్మణజీవితం.......15-3-88

తన హర్షితమూర్తి ద్వారా సర్వులకి నవ్వటం నేర్పించే వారు, తన శ్రేష్ఠఅదృష్టం యొక్క చిత్రం ద్వారా క్రొత్తప్రపంచం యొక్క చిత్రాన్ని తయారుచేసే తెలివైన చిత్రకారులైన పిల్లలతో విశ్వానికి ఆధారమూర్తి అయిన బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు విశ్వరచయిత, విశ్వం యొక్క శ్రేష్ఠఅదృష్టాన్ని తయారుచేసే బాప్‌దాదా తన యొక్క శ్రేష్ఠ అదృష్టం యొక్క చిత్ర స్వరూప పిల్లలను చూస్తున్నారు.బ్రాహ్మణాత్మలైన మీరందరు విశ్వం యొక్క శ్రేష్ఠ అదృష్టాన్ని తయారుచేసే చిత్రాలు. బ్రాహ్మణజీవితం యొక్క చిత్రం ద్వారా భవిష్య శ్రేష్ఠ అదృష్టం స్పష్టంగా కనిపిస్తుంది. బ్రాహ్మణజీవితం యొక్క ప్రతి శ్రేష్ఠకర్మ భవిష్య శ్రేష్ఠ ఫలాన్ని అనుభవం చేయిస్తుంది. బ్రాహ్మణజీవితం యొక్క శ్రేష్ఠసంకల్పం భవిష్య యొక్క శ్రేష్ఠ సంస్కారాన్ని స్పష్టం చేస్తుంది. వర్తమాన బ్రాహ్మణజీవితం యొక్క చిత్రం - భవిష్య అదృష్టవంతమైన ప్రపంచానిది. బాప్‌దాదా ఈవిధమైన భవిష్యత్తు యొక్క చిత్రాలైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. చిత్రాలు కూడా మీరే మరియు భవిష్య అదృష్టం యొక్క ఆధామూర్తులు కూడా మీరే. మీరు శ్రేష్ఠంగా అయినప్పుడే ప్రపంచం కూడా శ్రేష్ఠంగా అవుతుంది. మీరు ఎగిరేకళ యొక్క స్థితిలో ఉన్నప్పుడు విశ్వం కూడా ఎగిరేకళలో ఉంటుంది.బ్రాహ్మణాత్మలైన మీరు సమయానుసారం ఎలాంటి స్థితిని దాటుతూ ఉంటారో అలా విశ్వం యొక్క స్థితులు కూడా పరివర్తన అవుతూ ఉంటాయి. మీరు సత్వప్రధానస్థితిలో ఉన్నప్పుడు విశ్వం కూడా సత్వప్రధానస్థితిలో, స్వర్ణిమయుగంగా ఉండేది. మీరు మారితే ప్రపంచం కూడా మారుతుంది. మీరు ఇంత ఆధారమూర్తులు.

వర్తమాన సమయంలో బాబాతో పాటు ఎంతో శ్రేష్ఠపాత్రను అభినయిస్తున్నారు! మొత్తం కల్పంలో అన్నింటికంటే ఉన్నతోన్నతమైన విశేషపాత్ర ఈ సమయంలో అభినయిస్తున్నారు. బాబాతో పాటు సహయోగి అయ్యి విశ్వం యొక్క ప్రతి ఆత్మ యొక్క అనేక జన్మల ఆశలను పూర్తి చేస్తున్నారు. బాబా ద్వారా ప్రతి ఆత్మకి ముక్తి లేదా జీవన్ముక్తి యొక్క అధికారం ఇవ్వటానికి నిమిత్తంగా అయ్యారు.అందువలనే విశ్వం యొక్క సర్వాత్మల ఎదురుగా శ్రేష్ఠ ఆశాదీపాలు. సర్వుల కోరికలను పూర్తి చేసే బాబా సమాన కామధేనువులు అంటే కోరికలను పూర్తి చేసేవారు. ప్రతి ఆత్మకు ఇచ్ఛా మాత్రం అవిద్యా అంటే కోరికంటే ఏమిటో తెలియని స్థితిని ఎలా అనుభవం చేయిస్తున్నారంటే అర్ధకల్పం అనేక జన్మలు ముక్తాత్మలకు, జీవన్ముక్తి ఆత్మలకు కూడా ఏ కోరిక ఉండదు. ఒక జన్మ యొక్క కోరికలను పూర్తి చేసేవారు కాదు కానీ అనేక జన్మల కొరకు కోరికంటే ఏమిటో తెలియని స్థితిని అనుభవం చేయించేవారు.ఎలా అయితే బాబా యొక్క సర్వ బండారా, సర్వ ఖజానాలు సదా నిండుగా , అప్రాప్తి యొక్క నామరూపాలు ఉండవో అలా బాబా సమానంగా సదా మరియు సర్వ ఖజానాలతో నిండుగా ఉండాలి.

బ్రాహ్మణాత్మ అంటే ప్రాప్తిస్వరూప ఆత్మ, సంపన్నఆత్మ. ఎలా అయితే బాబా సదా లైట్‌హౌస్, మైట్‌హౌస్‌యో అలాగే బ్రాహ్మణాత్మలు కూడా బాబా సమానంగా లైట్,మైట్ హౌస్‌లు. ప్రతి ఆత్మకు తమ గమ్యానికి చేర్చే నిమిత్తులు.ఎలా అయితే బాబా ప్రతి సంకల్పం, ప్రతి మాట, ప్రతి కర్మ ద్వారా దాత, వరదాతయో అలాగే బ్రాహ్మణాత్మలు కూడా దాత, మాస్టర్ వరదాతలు. బాబా

Created by Universal Document Converter

బ్రాహ్మణజీవితం యొక్క చిత్రాలేనా? ఏదైనా చిత్రం తయారుచేసేటప్పుడు దానిలో అన్ని విశేషతలు చూపిస్తారు కదా! ఇలా వర్తమాన సమయం యొక్క బ్రాహ్మణజీవితం యొక్క చిత్రం యొక్క విశేషతలు మీలో నింపుకున్నారా? మీరు గొప్ప చిత్రకారులు మీ చిత్రాన్ని కూడా తయారు చేసుకుంటున్నారు. మీ చిత్రం తయారవుతూనే విశ్వం యొక్క చిత్రం తయారవుతూ ఉంటుంది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా!

కొంతమంది అడుగుతారు కదా, క్రొత్త ప్రపంచంలో ఏమి ఉంటాయి? అని. క్రొత్త ప్రపంచం యొక్క చిత్రమే మీరు. మీ జీవితంతో భవిష్యత్తు స్పష్టం అవుతుంది. ఈ సమయంలో కూడా మీ చిత్రంలో చూసుకోండి, ఎవరైనా చూసినా సదాకాలికంగా ప్రసన్నచిత్తులు అవ్వాలి సదా అటువంటి చిత్రం తయారయ్యిందా అని. ఎవరైనా కొద్దిగా అయినా అశాంతి యొక్క అలతో ఉన్నవారు మీ చిత్రాన్ని చూసి అశాంతిని మర్చిపోవాలి, శాంతి యొక్క అలలలో తేలియాడాలి. అప్రాప్తిస్వరూపులు స్వతహాగానే ప్రాప్తిని అనుభవం చేసుకోవాలి. బికారీగా అయి వచ్చినవారు నిండుగా అయి వెళ్ళాలి. మీ నవ్వుతూ ఉండే మూర్తి చూసి మనస్సు యొక్క లేదా కళ్ళ యొక్క ఏడుపు మర్చిపోయి నవ్వటం నేర్చుకోవాలి. మీరు కూడా బాబాని నవ్వటం నేర్పించారు అంటారు కదా! మీ పనే దు:ఖం నుండి విడిపించటం మరియు నవ్వటం నేర్పించటం. ఇటువంటి చిత్రమే బ్రాహ్మణజీవితం. సదా ఇది స్మృతిలో ఉంచుకోండి ,మేము ఆవిధమైన ఆధారమూర్తులం, పునాది అని. వృక్షం యొక్క చిత్రంలో చూడండి, బ్రాహ్మణులు ఎక్కడ కూర్చున్నారు? పునాది వద్ద కూర్చున్నారు కదా! బ్రాహ్మణుల పునాది గట్టిగా ఉంటే అర్ధకల్పం అచంచలంగా, అఢోల్‌గా ఉంటారు. మీరు సాధారణాత్మలు కాదు, ఆధారమూర్తులు, పునాది.

ఈ సమయంలో మీ యొక్క సంపూర్ణస్థితి సత్యయుగం యొక్క 16 కళాసంపూర్ణస్థితికి ఆధారం. ఇప్పటి ఒకే మతం అక్కడి ఒకే రాజ్యానికి ఆధారం. ఇక్కడి సర్వఖజానాల సంపన్నత – జ్ఞానం, గుణాలు, శక్తులు, సర్వఖజానాల సంపన్నత అక్కడి సంపన్నతకి ఆధారం. ఇక్కడి దేహాకర్షణకు అతీతస్థితి అక్కడ తనవు యొక్క ఆరోగ్య ప్రాప్తికి ఆధారం. అశరీరీస్థితి అనేది నిరోగిస్థితికి మరియు దీర్ఘాఆయుషుకి ఆధారం. ఇక్కడి నిశ్చింతాచక్రవర్తి యొక్క జీవితం అక్కడ ప్రతి ఘడియ మజాగా ఉండే జీవితానికి ఆధారం అవుతుంది. ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే అఖండ, స్థిర సాధన అక్కడి అఖండ,తరగని, నిర్విఘ్న సాధనాల ప్రాప్తికి ఆధారం అవుతుంది. ఇక్కడి చిన్న సంసారం తల్లి, తండ్రి (బాప్‌దాదా) మరియు సోదరి, సోదరులు అక్కడి చిన్న సంసారానికి ఆధారం అవుతుంది. ఇక్కడి ఒకే తల్లి, తండ్రి యొక్క సంబంధం యొక్క సంస్కారం అక్కడ కూడా ఒకే విశ్వమహారాజు మరియు మహారాణిని తల్లి, తండ్రి రూపంలో అనుభవం చేసుకుంటారు. ఇక్కడి స్నేహపూర్వక పరివారం యొక్క సంబంధం అక్కడ కూడా రాజులైనా, ప్రజలైనా కానీ ప్రజలు కూడా తమని పరివారంగా భావిస్తారు. స్నేహం యొక్క సమీపత పరివారంలో ఉంటుంది. ఎవరి కర్తవ్యం వారికి ఉంటుంది కానీ స్నేహంతో నిండిన కర్తవ్యాలు ఉంటాయి కానీ సంకోచం మరియు భయం ఉండదు. భవిష్యత్తు యొక్క చిత్రాలు మీరే కదా! ఈ విషయాలనింటినీ మీ చిత్రంలో పరిశీలన చేసుకోండి – ఎంత వరకు శ్రేష్టచిత్రంగా తయారయ్యాను అని లేదా ఇప్పటి వరకు రేఖలు గీస్తున్నారా? నైపుణ్య చిత్రకారులు కదా! ప్రతి ఒక్కరు ఎంత వరకు చిత్రాన్ని తయారుచేసుకున్నారు? అని బాప్‌దాదా ఇదే చూస్తూ ఉంటారు. [illegible]

Created by Universal Document Converter

ఇలా అయ్యింది అని ఇతరులను నిందించకండి. మీ చిత్రాన్ని మీరే తయారుచేసుకోవాలి. అన్ని వస్తువులు బాప్‌దాదా నుండి లభిస్తున్నాయి, దానిలో లోపం లేదు కదా! ఇక్కడ కూడా ఆట నేర్చుకుంటున్నారు కదా, దీనిలో కావలసిన వాటిని కొని బిల్డింగ్ తయారుచేస్తున్నారు ఎంత కావాలంటే అంత తీసుకోవచ్చు. తీసుకునేవారు తీసుకోగలగాలి అంతే. తెరిచి ఉన్న బజారు, రెండు తీసుకోవాలి, నాలుగు తీసుకోవాలి అని బాప్‌దాదా లెక్కించటం లేదు. చాలా పెద్ద చిత్రాన్ని తయారుచేసారు కదా! సదా మిమ్మల్ని మీరు మేమే భవిష్యత్తు యొక్క అదృష్టం యొక్క చిత్రాలము అని అనుకోండి. ఇలా భావించి ప్రతి అడుగు వేయండి. స్నేహి అయిన కారణంగా సహయోగం కూడా లభిస్తుంది మరియు సహయోగి అయిన కారణంగా ప్రతి ఆత్మకి బాబా యొక్క సహయోగం లభిస్తుంది. కొంతమంది ఆత్మలకు ఎక్కువ సహయోగం మరియు కొందరికి తక్కువ అనేది ఉండదు. బాబా యొక్క సహయోగమైతే ప్రతి ఆత్మకు ఒకటికి కోటానుకోట్ల రెట్లు లభిస్తుంది. సహయోగి ఆత్మలు ఎవరైతే ఉన్నారో వారందరికీ బాబా యొక్క సహయోగం సదా ప్రాప్తిస్తుంది మరియు ఎంత వరకో అంత వరకు తప్పక లభిస్తుంది.బాబా యొక్క సహయోగం ఉంటే ప్రతి కార్యం జరిగే తీరుతుంది. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కూడా మరియు చేసుకుంటూ ఉండండి. ఏ కష్టం లేదు. ఎందుకంటే భాగ్యవిధాత ద్వారా భాగ్యం యొక్క ప్రాప్తి ఆధారంగా ఉంది. ఎక్కడ భాగ్యం ఉంటుందో, వరదానం ఉంటుందో అక్కడ కష్టమనేది ఉండనే ఉండదు.

ఎవరి చిత్రం అయితే చాలా బావుంటుందో వారికి మొదటి నెంబర్ తప్పక వస్తుంది. అందరు మొదటి తరగతిలోకి వచ్చేవారు కదా! మొదటి నెంబర్ అయితే ఒకరే వస్తారు కానీ మొదటి తరగతి అయితే ఉంది కదా! దేనిలో రావాలి? మొదటి తరగతి అయితే అందరి కొరకు ఉంది. బుకింగ్ చేసుకోవటం మంచిది. బాప్‌దాదా అయితే అందరికీ అవకాశం ఇస్తున్నారు, భారతవాసీయులైనా, డబల్‌విదేశీయులైనా కావచ్చు. ఎందుకంటే ఇప్పుడింకా ఫలితం ప్రకటించబడలేదు. ఫలితం ప్రకటించిన తర్వాత కూడా మంచిమంచి వారు అప్పుడప్పుడు వెళ్ళిపోతున్నారు. ఆ చోటు మీకు దొరకవచ్చు. అందువలన ఏది తీసుకోవాలన్నా ఇప్పుడు అవకాశం ఉంది. తర్వాత ఖాళీ లేదు అని బోర్డ్ పెడతారు. ఈ సీటులు నిండిపోతాయి. అందువలన బాగా ఎగరండి. పరుగుపెట్టటం కాదు, ఎగరండి, పరుగుపెట్టేవారు క్రిందే ఉండిపోతారు, ఎగిరేవారు ఎగిరిపోతారు. ఎగిరిపోండి మరియు ఎగిరింపచేయండి. మంచిది.

**నలువైపుల ఉన్న శ్రేష్ఠఅదృష్టం యొక్క శ్రేష్ఠచిత్రస్వరూప మహానాత్మలకు,** సదా స్వయాన్ని విశ్వం యొక్క ఆధారమూర్తిగా అనుభవం చేసుకునే ఆత్మలకు, సదా తమ ప్రాప్తిస్వరూప అనుభూతుల ద్వారా ఇతరులకు కూడా ప్రాప్తిస్వరూప అనుభవం చేయించే శ్రేష్ఠాత్మలకు, సదా బాబా యొక్క స్నేహం మరియు సహయోగం యొక్క కోటానుకోట్ల అధికారాన్ని అనుభవం చేసుకునే పూజ్య బ్రాహ్మణుల నుండి దేవాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

Created by Universal Document Converter